శనివారం

07-09-2024

# ముందడుగు

దినపత్రిక

సంపుటి: 1, సంచిక: 449 పేజీలు: 4 | ₹6

EPAPER.MUNDADUGU.COM

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD | KARIMNAGAR | WARANGAL | JAGITYAL | KHAMMAM | NALGONDA | MAHABOOBNAGAR | NIZAMABAD




ఆ గణనాధుని ఆశీర్వాదంతో అందరి జీవితాల్లో విజయం కలగాలని, అందరికి వినాయకుడి ఆశీర్వాదం ఎల్లవేళలా ఉండాలని కోరుతూ ముందడుగు పాఠకులకు, మిత్రులకు, సలహాదారులకు వినాయక చవితి శుభాకాంక్షలు..

రాజేంద్ర పల్నాటి
చీఫ్ ఎడిటర్. ముందడుగు

## వరదలతో తీవ్రంగా నష్టపోయాం

### సుమారు 5,438 కోట్ల నష్టం జరిగినట్టు అంచనా

### కేంద్రమంత్రికి వివరించిన సీఎం రేవంత్‌రెడ్డి



ముందడుగు తెలంగాణ:
తెలంగాణ రాష్ట్రంలో వరద నష్టం తీవ్రంగా ఉందని, తక్షణ సాయంతో పాటు శాశ్వత పునరుద్ధరణ పనులకు తగిన నిధులు కేటాయించాలని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివ్‌రాజ్‌సింగ్ చౌహాన్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. రాష్ట్రంలో వరదల వల్ల సుమారు 5,438 కోట్ల నష్టం జరిగినట్టు ప్రాథమికంగా అంచనా వేసినట్టు వివరించారు. ఎస్‌డీఆర్‌ఎఫ్ నిధుల విడుదల విషయంలో మార్గదర్శకాలను సడలించాలని కోరారు. సచివాలయంలో కేంద్ర మంత్రికి వరద ప్రభావం, నష్టాన్ని ముఖ్యమంత్రి, అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఆంధ్రప్రదేశ్‌కు ఎలాంటి సాయం చేస్తారో తెలంగాణకూ అదే స్థాయిలో చేయాలని, రెండు రాష్ట్రాలనూ ఒకే విధంగా చూడాలని సీఎం కోరారు. పలు జిల్లాల్లో ఒక్క రోజే 40 సెం.మీ వర్షంకురిసిందని, వరద ప్రభావిత జిల్లాల్లో పరిస్థితి దారుణంగా మిగతా 2లో



## తెలుగు రాష్ట్రాలకు ఎస్డీఆర్ఎఫ్ నిధులు

### రూ.3,448 కోట్లు ఇవ్వాలని కేంద్ర నిర్ణయం

ముందడుగు జాతీయం:
తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షా లు, వరదల కారణంగా అతలాకుతలమైన తెలుగు రాష్ట్రాలకు.. విపత్తు నిర్వహణ నిధి (ఎస్డీఆర్ఎఫ్) నుంచి రూ.3,448 కోట్లు ఇవ్వాలని కేంద్రం నిర్ణయించినట్టు సమాచారం. తక్షణ సహాయక చర్యల కోసం ఈ నిధులు కేటాయిస్తున్నట్టు కేంద్రం పేర్కొంది. ఇప్పటికే కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌తో పాటు, కేంద్ర బృందం తెలుగు రాష్ట్రాల్లో పర్యటించి వరదల కారణంగా జరిగిన నష్టాన్ని పరిశీలించింది.



జూనియర్ వైద్యురాలిపై గ్యాంగ్‌రేప్ కాదు

మిగతా 2లో



భారత సంపన్న మహిళ ఎన్నికల్లో పోటీ

మిగతా 2లో



విడిగా విక్రయించే టీలో కల్తీ యొక్క సూచికలు

మిగతా 3లో



విష సర్పంతో యువకుడి విన్యాసం

మిగతా 4లో

## 5 రోజుల్లో 10 లక్షల మందికి ఆహారం

### వరద బాధితులకు అక్షయపాత్ర సహాయం





ముందడుగు విజయవాడ:
ఎడతెరిని లేని వర్షా ల కారణంగా ఉప్పొంగిన వరదలతో విజయవాడ అతలాకుతలంగా మారిపోయింది. వరదల్లో చిక్కుకున్న వరద బాధితులకు గత ఐదు రోజులుగా సుమారు మిగతా 2లో

## విద్యుత్ అధికారులు లంచం అడిగితే ఫిర్యాదు చెయ్యండి

### నంబర్లు ప్రకటించినా సంస్థ సీఎండీ




ముందడుగు తెలంగాణ:
ప్రభుత్వ అధికారులు ప్రజలకు సేవ చేయాలి. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలి.. అలాంటిది దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థకు చెందిన సిబ్బంది లేదా అధికారులు లంచం అడిగితే తమకు తెలియజేయాలని సంస్థ మిగతా 2లో

ముందడుగు
శనివారం, 07-09-2024, హైదరాబాద్

# వరదలతో తీవ్రంగా నష్టపోయాం

(మొదటిపేజీ తరువాయి)
ఉందని సీఎం చెప్పారు. రహదారులు, ఇళ్లు, బ్రిడ్జిలు పూర్తిగా దెబ్బతిన్నాయని.. రాకపోకలు స్తంభించాయని సీఎం తెలిపారు. ప్రభావిత ప్రాంతాల్లో తీవ్ర పంట నష్టం జరిగిందని.. పొలాలన్నీ రాళ్లు, ఇసుక మేటలతో నిండిపోయాయని వివరించారు. తక్షణ సాయంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున బాధిత కుటుంబాలకు రూ.10వేలు పంపిణీ చేస్తున్నట్లు కేంద్ర మంత్రికి సీఎం చెప్పారు. కేంద్ర మంత్రి బండి సంజయ్, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీఎస్ శాంతికుమారి వివిధ శాఖల ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

# 5 రోజుల్లో 10 లక్షల మందికి ఆహారం

(మొదటిపేజీ తరువాయి)
10 లక్షల మందికి ఆహారం అందించామని అక్షయపాత్ర విజయవాడ, గుంటూరు ప్రెసిడెంట్ వంశీదాస ప్రభు చెప్పారు. దివీస్ ల్యాబ్, ప్రభుత్వ సహకారంతో రికార్డు స్థాయిలో బాధితులకు ఆహారాన్ని అందించామన్నారు. ప్రభుత్వం ఎప్పుడు, ఎంత అడిగినా అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని వంశీదాస చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతోనే ఇంత మందికి అందించగలిగామన్నారు. తాము ఎంత ఆహారం వండినా .. దానిని బాధితుల వద్దకు చేర్చడం గొప్ప విషయమన్నారు. అక్షయపాత్ర చరిత్రలో 10లక్షల మందికి ఆహారం అందించడం రికార్డు అని పేర్కొన్నారు. ప్రభుత్వం ఎన్ని రోజులు చేయమంటే అన్ని రోజులు చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.

# విద్యుత్ అధికారులు లంచం అడిగితే ఫిర్యాదు చెయ్యండి




(మొదటిపేజీ తరువాయి)
సీఎండీ ముషారఫ్ ఫరూఖి తెలిపారు. ఈ మేరకు సీఎండీ కార్యాలయంలో అవినీతి ఫిర్యాదులు స్వీకరించడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. లంచం అడిగితే 040 - 2345 4884 లేదా 7680901912 నంబర్లకు కాల్ చేసి ఫిర్యాదు చేయొచ్చని ఓ ప్రకటనలో తెలిపారు.
"మా సంస్థ విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించడానికి అత్యున్నత ప్రమాణాలను పాటిస్తోంది. కొంతమంది సిబ్బంది, అధికారులు అవినీతికి పాల్పడుతూ సంస్థకు చెడ్డపేరు తెస్తున్నారు. ఈ నేపథ్యంలో వినియోగదారుల సమస్యలు/ఫిర్యాదులు నేరుగా తీసుకొని వాటికి పరిష్కరించి అక్రమాలను అడ్డుకునేందుకు ఈ ప్రత్యేక ఏర్పాట్లు చేశాం. ఉద్యోగులు వినియోగదారులకు ఇబ్బంది కలిగేలా ప్రవర్తించినా, విధుల పట్ల నిర్లక్ష్యం వహించినా సహించేది లేదు"అని సీఎండీ ముషారఫ్ పేర్కొన్నారు. ఇప్పటికే నూతన సర్వీసుల మంజూరు, కేటగిరి మార్పు, టైటిల్ ట్రాన్స్‌ఫర్, బిల్లింగ్ లోపాలు ఇతర సేవలు పొందేందుకు సంస్థ వెబ్‌సైట్, మొబైల్ యాప్‌లో అవకాశం కల్పించినట్లు చెప్పారు.

# జూనియర్ వైద్యురాలిపై గ్యాంగ్‌రేప్ కాదు

## సీబీఐ విచారణలో గుర్తించినట్లు వెల్లడి
## సంజయ్ రాయ్ ఒక్కడే దారుణానికి పాల్పడ్డట్టు నిర్ధారణ

ముందడుగు పశ్చిమబెంగాల్:
పశ్చిమ బెంగాల్ కోల్‌కతాలో జూనియర్ వైద్యురాలిపై జరిగిన అత్యాచారం, హత్య ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. దీనిపై కేంద్ర సంస్థ సీబీఐ ముమ్మర దర్యాప్తు చేస్తోంది. ఆ వైద్యురాలిపై సామూహిక అత్యాచారం జరిగినట్లు గతంలో వార్తలు వచ్చాయి. అయితే ఆ వార్తల్లో వాస్తవం లేదని తన విచారణలో సీబీఐ గుర్తించినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. నిందితుడు సంజయ్‌రాయ్ ఒక్కడే ఈ దారుణానికి ఒడిగట్టాడని నిర్ధరించినట్లు పేర్కొన్నాయి. అలాగే దర్యాప్తు తుదిదశకు చేరుకుందని, త్వరలో కోర్టులో అభియోగాలు దాఖలు చేయనుందని తెలిపాయి. తొలుత ఈ కేసును బెంగాల్ పోలీసులు దర్యాప్తు చేశారు. అయితే ఆ విచారణపై అనుమానాలు వ్యక్తంకావడంతో కోల్‌కతా హైకోర్టు ఆ కేసును సీబీఐకి బదిలీ చేసింది. "కేసు పూర్తిచేయడానికి నేను ఐదు రోజుల సమయం అడిగాను. కానీ దానిని సీబీఐకి బదిలీ చేశారు.



రోజులు గడుస్తున్నా న్యాయం మాత్రం లభించడం లేదు. అలాగే కేసు పురోగతి గురించి ఎలాంటి వివరాలు ఇవ్వడం లేదు" అంటూ మమత విమర్శలు చేస్తోన్న తరుణంలో తాజా వార్తలు వచ్చాయి. ఆర్జీ కర్ ఆసుపత్రిలోని సెమినార్ రూమ్‌లో ఆగస్టు 9న పీజీ వైద్య విద్యార్థి విగత జీవిగా కనిపించి ఉండటాన్ని గుర్తించారు. తొలుత ఆత్మహత్య చేసుకుందని అధికారులు చెప్పినప్పటికీ.. అత్యాచారమని దర్యాప్తులో తేలింది. వాలంటీర్‌గా పనిచేస్తున్న సంజయ్‌రాయ్‌ను ఈ కేసులో పోలీసులు ఘటన జరిగిన మరుసటి రోజే అరెస్టు చేశారు. అతడి మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకొని పరిశీలించగా.. పలు అశ్లీల వీడియోలు ఉన్నట్లు గుర్తించారు.

# భారత సంపన్న మహిళ ఎన్నికల్లో పోటీ

## స్వతంత్ర్య అభ్యర్థిగా బరిలో సావిత్రి జిందాల్

ముందడుగు హర్యానా:
భారతదేశంలో సంపన్న మహిళగా పేరుగాంచిన సావిత్రి జిందాల్ హర్యానా ఎన్నికల్లో స్వతంత్ర్య అభ్యర్థిగా బరిలో దిగాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఆమె బిజెపి టికెట్‌తో హిస్సార్ నుంచి బరిలోకి దిగుతారని భావించారు. కాని హిస్సార్ నియోజకవర్గం టికెట్ సావిత్రి జిందాల్‌కు ఇవ్వలేదు. ఆ అసెంబ్లీ నియోజకవర్గ టికెట్‌ను రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి కమల్‌గుప్తాకు కేటాయించింది. ఆయన గత రెండుసార్లుగా అక్కడినుంచి పోటీ చేసి విజయం సాధించారు. ఈనేపథ్యంలో ఆమె విలేకర్లతో మాట్లాడుతూ... "హిస్సార్ నా ఇల్లు. అక్కడి ప్రజల గోడును వినాల్సిన బాధ్యత నాపై ఉంది" అని పేర్కొన్నారు. తాను బిజెపిలో



చేరలేదని.. కాంగ్రెస్‌ను వీడలేదని నర్మగర్భంగా వ్యాఖ్యానించారు. తన కుమారుడు, కురుక్షేత్ర ఎంపీ నవీన్ జిందాల్ ఆధ్వర్యంలో కురుక్షేత్రలో జరుగుతున్న బిజెపి సభ్యత్వ నమోదులో తాను పాల్గొనలేదని వెల్లడించారు. తాను బిజెపి సీనియర్ నాయకత్వం తీసుకొన్న నిర్ణయంతో ఆగ్రహంగా లేనని పేర్కొన్నారు. ఇదే తన చివరి ఎన్నికలని ఆమె ప్రకటించారు. బిజెపి హయాంలో చాలా పనులు చేసినా.. ఇంకొన్ని మిగిలే ఉన్నాయని వెల్లడించారు. ఈసారి విజయం సాధిస్తే.. పెండింగ్‌లో ఉన్న పనులు మొత్తం పూర్తిచేస్తానని హామీ ఇచ్చారు. ఈమె కుమారుడు నవీన్ జిందాల్ ప్రస్తుతం బిజెపి ఎంపీగా ఉన్నారు.

ముందడుగు
శనివారం, 07-09-2024, హైదరాబాద్



# 34 ఏళ్ల కిందట రూ.20 లంచం తీసుకున్న కానిస్టేబుల్

## ఇప్పుడు అరెస్ట్ వారెంట్ జారీ చేసిన కోర్టు

ముందడుగు బీహార్:
ఒక కానిస్టేబుల్ 34 ఏళ్ల కిందట రూ.20 లంచం తీసుకున్నాడనే కేసులో కోర్టు తాజాగా అరెస్ట్ వారెంట్ జారీ చేసిన అరుదైన ఘటన బిహార్‌లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. 1990లో బిహార్‌లోని సహార్సా రైల్వేస్టేషన్‌లో అప్పటి కానిస్టేబుల్ సురేశ్ ప్రసాద్ సింగ్ విధులు నిర్వర్తించేవాడు. 1990 మే 6న స్టేషన్ ప్లాట్‌ఫారమ్‌పై కూరగాయల మూటను తీసుకువెళ్తున్న సీతాదేవి అనే మహిళను ఆపి, రూ.20 లంచం ఇవ్వాలని సురేశ్ ప్రసాద్ డిమాండ్ చేశాడు. ఆమె అతడికి డబ్బులు ఇస్తున్న సమయంలో అప్పటి రైల్వేస్టేషన్ ఇన్‌ఛార్జి కానిస్టేబుల్‌ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకొని పోలీసులకు అప్పగించడంతో అతడిని అరెస్ట్ చేశారు. అయితే 1999లో ఆ కానిస్టేబుల్ బెయిల్ తీసుకొని పరారయ్యాడు. దీంతో అతడికి బెయిల్ రద్దు చేసి, అరెస్ట్ వారెంట్ జారీ చేశారు. నిందితుడు తప్పుడు చిరునామా, వివరాలు ఇవ్వడంతో అతడి ఆచూకీ పోలీసులకు దొరకలేదు.

మాజీ కానిస్టేబుల్‌ను అప్పటినుంచి పోలీసులు అదుపులోకి తీసుకోకపోవడంతో ఈ కేసులో నిందితుడిని అరెస్ట్ చేసి, కోర్టు ముందు హాజరుపరచాలని ముప్పై నాలుగు ఏళ్ల తర్వాత స్పెషల్ విజిలెన్స్ జడ్జి సుదేష్ శ్రీవాస్తవ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డిజిపి)ని గురువారం ఆదేశించారు. పోలీసుశాఖలో అవినీతి, దుష్ప్రవర్తనకు సంబంధించి దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరిస్తున్న సమయంలో తాజాగా ఈ కేసుపై కోర్టు దృష్టి సారించినట్లుగా అధికారులు పేర్కొన్నారు.

### లీడర్స్ వీక్‌తో కలిసి

# ఉపాధ్యాయుల దినోత్సవాన్ని ఆచరించుకున్న టీచ్ ఫర్ ఇండియా




ముందడుగు హైదరాబాద్:
ఉపాధ్యాయులను స్మరించుకునేలా, బాలల్లో విద్యా సమానత్వం కోసం పనిచేస్తున్న టీచ్ ఫర్ ఇండియా లీడర్స్ వీక్‌ని నిర్వహించింది. భారతదేశం వ్యాప్తంగా తక్కువ ఆదాయాన్ని గడిస్తున్న సముదాయాలలోని విద్యార్థులను ప్రేరేపించి, సాధికారత కలిపంచేందుకు విభిన్న రంగాలకు చెందిన 200 మంది ప్రభావవంతమైన వ్యక్తులను ఈ కార్యక్రమం ఒక్క చోటుకు చేర్చింది. నారాయణ్ మూర్తి, వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌లో యంగ్ గ్లోబల్ లీడర్ డాక్టర్ రితేష్ మాలిక్, ఆకాశ ఎయిర్ సహ వ్యవస్థాపకుడు మరియు బోర్డ్ మెంబర్ ఆదిత్య ఘోష్, మేక్‌మైట్రిప్ వ్యవస్థాపకుడు మరియు సీఈఓ దీప్ కల్రా, ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ సహ వ్యవస్థాపకుడు ఆకాశ్ చౌదరి, పేయూ సీటీఓ నరేంద్ర బాబు, ఎన్‌డీటీవీలో మాజీ ఎడిటర్ సోనియా సింగ్, ఐఆర్ఎస్ అధికారిణి సుసాన్ థామస్, ఏఐ అడ్వైజరీ క్లౌడ్ టీసీఎస్ మరియు కన్సల్టింగ్ గ్లోబల్ హెడ్, వంటల ప్రభావశీలి క్రిష్ అశోక్‌తో పాటు వివిధ రంగాలకు చెందిన సంజనా సాగి, లక్ష్మి మంచు, వరుణ్ గ్రోవర్ మరియు కేతకి మాతేగాంకర్ వంటి ప్రముఖులు అహ్మదాబాద్, బెంగళూరు, చెన్నై, ఢిల్లీ, హైదరాబాద్, ముంబయి, పుణె మరియు కోల్‌కతాలోని టీచ్ ఫర్ ఇండియా తరగతి గదులను సందర్శించారు. వారు తమ వ్యక్తిగత జీవిత ప్రయాణాలను, తమ విలువైన అభిప్రాయాలను విద్యార్థులతో పంచుకున్నారు. నాయకత్వం, సమస్య-పరిష్కారం, నైపుణ్యం పెంపుదల, లింగ సమానత్వం, జర్నలిజం మరియు వ్యక్తిగత ఫైనాన్స్‌పై ఆకర్షణీయమైన వర్క్‌షాప్‌లు నిర్వహించారు.

# విడిగా విక్రయించే టీలో కల్తీ యొక్క సూచికలు

ముందడుగు హైదరాబాద్:
ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మందికి రోజువారీ జీవితంలో ముఖ్యమైన పానీయంగా టీ నిలువడం మాత్రమే కాదు , ప్రతి రోజా దాని ప్రాముఖ్యత పెరుగుతుంది. ఇటీవలి సంవత్సరాలలో ప్రపంచ వ్యాప్తంగా టీ ఉత్పత్తి 5.8 మిలియన్ టన్నులను అధిగమించడంతో, టీ పరిశ్రమ వేగంగా విస్తరించింది. భారతదేశంలో, ఎక్కువ మంది ఇష్టపడే ఒక ప్రియమైన పానీయంగా టీ మిగిలిపోయింది, ఇక్కడ వినియోగం క్రమంగా పెరుగుతోంది. 2022 సంవత్సరంలోనే, భారతదేశం దాదాపు 1.2 బిలియన్ కిలోగ్రాముల టీని వినియోగించింది, ఇది దాని సాంస్కృతిక మరియు సామాజిక ప్రాముఖ్యతకు నిదర్శనం. అయినప్పటికీ, టీకి పెరుగుతున్న డిమాండ్ తో టీ లో కల్తీ పెరుగుదలకు కూడా దారితీసింది, టీ తయారీలో ఇక్కడ ఖర్చులను తగ్గించుకోవడానికి మరియు లాభాలను పెంచుకోవడానికి వినియోగించ కూడని పదార్థాలను టీలో కలుపుతున్నారు.

ఈ కథనంలో విడిగా విక్రయించే టీ లో కల్తీ యొక్క సూచికలను అన్వేషిస్తుంది మరియు వినియోగదారులకు అటువంటి ఉత్పత్తులను గుర్తించడానికి మరియు నివారించడానికి ఆచరణాత్మక పద్ధతులను అందిస్తుంది. ఆర్థిక ప్రపంచీకరణ పురోగమిస్తున్న కొద్దీ, టీ భద్రత ఆందోళనకర అంశం గా పరిణమిస్తుంది, ప్రత్యేకించి బ్రాండెడ్ రకాలు కంటే విడిగా విక్రయించే టీలో కల్తీ చాలా సర్వ సాధారణంగా మారింది. స్వచ్ఛమైన, కల్తీ లేని టీని నిర్ధారించడం అనేది వినియోగదారుల హక్కు. రిటైలర్లు మరియు వినియోగదారుల మధ్య నమ్మకాన్ని పెంపొందించడం ఇప్పుడు చాలా అవసరం.



ముందడుగు
శనివారం, 07-09-2024, హైదరాబాద్



### స్వేచ్ఛ మరియు దాని వైవిధ్య దృక్పథాలుపై

# కళా ప్రదర్శన

### క్రెమోన్ మాంటిస్సోరి లైఫ్ స్కూల్ విద్యార్థులు నిర్వహణ

ముందడుగు హైదరాబాద్:

మెహిదీపట్నంలోని క్రెమోన్ మాంటిస్సోరి లైఫ్ స్కూల్‌లోని పిల్లలు "స్వేచ్ఛ మరియు దాని విభిన్న దృక్కోణాలు" అనే ఇతివృత్తాన్ని అన్వేషిస్తూ ఆర్ట్ ఎగ్జిబిట్‌ను నిర్వహించారు. ఎగ్జిబిట్‌లో స్వేచ్ఛ అనే బహుముఖ భావనపై విద్యార్థుల సృజనాత్మక వివరణను ప్రదర్శించారు. స్వేచ్ఛ అనేది ప్రతి వ్యక్తికి చాలా విషయాలను సూచిస్తుంది - మీ కోసం విషయాలను నిర్ణయించుకోవడం నుండి, ఒంటరిగా ప్రయాణించడం; ఇంటి నుండి బయటకు వెళ్లడం నుండి, ఆక్రమణదారుల బారి నుండి దేశంగా స్వాతంత్ర్యం పొందడం వరకు," క్రెమోన్ మాంటిస్సోరి డైరెక్టర్ వినయా దేవి అన్నారు. "స్వేచ్ఛ వ్యక్తి నుండి వ్యక్తికి మారవచ్చు మరియు పెద్ద నుండి చిన్న వరకు ఉంటుంది. స్వేచ్ఛ కూడా పరిమితులతో వస్తుంది. స్వేచ్ఛతో పాటు బాధ్యత కూడా వస్తుంది."
"ఎగ్జిబిషన్ యొక్క ఉద్దేశ్యం ఏమిటంటే, స్వేచ్ఛ అనేది వివిధ సమయాల్లో వేర్వేరు వ్యక్తులకు చాలా విషయాలను సూచిస్తుంది మరియు స్వేచ్ఛ ఎల్లప్పుడూ పరిమితుల సమితితో వస్తుందని పిల్లలు అర్థం చేసుకోవడం మరియు ప్రదర్శించడం" అని పాఠశాల జోడించింది. "ఇది క్రెమోన్ మాంటిస్సోరి లైఫ్ స్కూల్ పిల్లలు ప్లాన్ చేసి అమలు చేసిన చొరవ, మరియు వారు దీనిని వినూత్నంగా తల్లిదండ్రులు మరియు ఇతర అతిథులకు ప్రదర్శించారు."

### వరంగల్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడుగా

# సంగ వెంకటరాజం




ముందడుగు హైదరాబాద్:

z30 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిని ఒక కళగా, ఒక బాధ్యతగా, ఇష్టంగా పేదరికంలో పుట్టి వృత్తినే దైవంగా భావిస్తూ పై చదువులు చదివి ఒక ఉపన్యాసకునిగా, ఉపాధ్యాయుడిగా ఎంతో మంది విద్యార్థిని విద్యార్థులకు విద్యను అందించి అదే విధంగా వివిధ కళాశాలలు విద్యాసంస్థలను స్థాపించి తోటి నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తూ వస్తున్న విద్యావేత్త,సామాజికవేత్త సంగ వెంకట్రాజం గారిని వరంగల్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక చేయడం చాలామంది విద్యార్థులు ఉపాధ్యాయ బృందాలు హర్షం వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 5, 2024 న శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణ గారి జయంతిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరము గురుపూజోత్సవాన్ని ఘనంగా జాతీయస్థాయిలో నిర్వహిస్తారు. వరంగల్ జిల్లాలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ జ్ఞానేశ్వర్ గారి ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా వరంగల్ ఎంపీ డాక్టర్ కావ్య, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద, వర్ధన్నపేట శాసనసభ్యులు నాగరాజు, పరకాల శాసనసభ్యులు ప్రకాష్ రెడ్డి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, మండల విద్యాశాఖ అధికారి విజయకుమార్ ఆధ్వర్యంలో ఘనంగా వరంగల్ ఉర్సిగుట్టలోని ఆకుతోట ఫంక్షన్ హాల్ లో గురుపూజోత్స కార్యక్రమాన్ని నిర్వహించారు.

### టికెట్ ఇవ్వలేదని

# ఏడ్చిన మాజీ ఎమ్మెల్యే

### హర్యానాలో మొదలైన ఎన్నికల సీజన్

ముందడుగు హర్యానా:

హర్యానాలో ఎన్నికల సందడి మొదలయింది. రాష్ట్రంలో అక్టోబర్ 5వ తేదీన అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో పార్టీలు తమ అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తున్నాయి. బీజేపీ కూడా తమ అభ్యర్థుల జాబితాను బయటపెట్టింది. అయితే మాజీ ఎమ్మెల్యే శశి రంజన్ పర్మార్‌కు ఆ జాబితాలో చోటు దక్కలేదు. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీపడే అభ్యర్థుల జాబితాలో పేరు లేకపోవడంతో మాజీ ఎమ్మెల్యే శశి రంజన్ ఆవేదనకు గురయ్యారు. బివానీ లేదా తోషామ్ నుంచి పోటీ చేయాలని ఆయన భావించారు. జాబితాలో తన పేరు ఉంటుందని అనుకున్నానని ఆ మాజీ ఎమ్మెల్యే ఏడ్చేశారు. బాధను తట్టుకోలేక కన్నీళ్లు రాల్చారు. ఎంత మంది వారించినా.. ఆయన మాత్రం తన దుఖ్కాన్ని ఆపుకోలేకపోయారు. తన పేరును పరిశీలనలో ఉంచారని ప్రజలకు నమ్మచెప్పానని, కానీ ఇప్పుడు ఏం చేయాలని, నిస్సహాయుడిగా మారినట్లు మాజీ ఎమ్మెల్యే తెలిపారు. అక్టోబర్ 8న ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి.



# విష సర్పంతో యువకుడి విన్యాసం

### విన్యాసం వికసించి పోయిన ప్రాణాలు



ముందడుగు కామారెడ్డి:

పాము అని పేరు చెప్పగానే చాలా మంది వణికిపోతారు. ఇంకా పాము కనిపిస్తే హడలిపోతారు. అలాంటిది విష సర్పంతో విన్యాసం యువకుడి ప్రాణాలను బలి తీసుకున్నది. నాగుపామును పట్టిన తర్వాత.. ఫోటోలకు ఫోజు ఇచ్చేందుకు ఆ పాము తలను నోట్లో పెట్టుకున్నాడు ఓ యువకుడు. అయితే ఆ విన్యాసం కాస్త వికటించింది. కామారెడ్డి జిల్లా బాన్సువాడ లోని దేశాయిపేట గ్రామంలో ఈ ఘటన జరిగింది. పాములు పట్టే శివ ఆ పాము కాటుకు బలయ్యాడు. గ్రామంలోని డబుల్ బెడ్ రూమ్ సముదాయంలోకి దాదాపుగా 6 ఫీట్ల అడుగుల నాగుపాము వచ్చింది. దాన్ని గమనించిన స్థానికులు స్నేక్ క్యాచర్ శివకు సమాచారం అందించారు. నాగుపామును పట్టుకున్న శివ దానిని అలాగే నోట్లో పెట్టుకుని గ్రామస్థుల ముందు విన్యాసాలు చేశాడు. పాము తలను నోట్లో పెట్టుకుని ఫోటోలు దిగాడు. కొందరు దీన్ని వీడియో కూడా తీశారు. ఇంతలోనే ఆ పాము నోట్లోనే కాటు వేసినట్లు తెలిసింది. నోట్లో నాగుపాము తలను పెట్టుకొని సాహసాలు చేస్తున్న సమయంలో పాము కాటు వేసిన విషయాన్ని శివ గ్రహించలేకపోయాడు. ఇంటివద్ద అచేతనంగా పడి ఉన్న శివను గుర్తించి ఆసుపత్రికి తరలించారు. అప్పటికే అతను చెందినట్లు వైద్యులు తెలిపారు.

ముందడుగు
శనివారం, 07-09-2024, హైదరాబాద్



# నా జోలికొస్తే అంతే..!

మలయాళ ఫిల్మ్ ఇండస్ట్రీలోని కాస్టింగ్ కౌచ్ తీవ్రతపై జస్టిస్ కె.హేమ కమిటీ ఇచ్చిన రిపోర్ట్ పుణ్యమా అని.. ప్రస్తుతం దేశవ్యాప్తంగా కాస్టింగ్ కౌచ్ అనేది చర్చనీయాంశంగా మారింది. తాజాగా నటి ఆదాశర్మ ఓ ప్రైవేటు ఛానల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ కాస్టింగ్ కౌచ్‌కి సంబంధించిన ప్రశ్న ఆమెకు ఎదురైంది. మీ కెరీర్‌లో మీరెప్పుడైనా కాస్టింగ్ కౌచ్‌ని ఎదుర్కొన్నారా? అని ఆదాను అడగ్గా.. 'మీకు తెలీని విషయం ఏంటంటే.. నాకు మార్షల్ ఆర్ట్స్ బాగా తెలుసు. నానచాకు తిప్పడంలో నేను ఎక్స్‌పర్ట్. సినిమాల్లో యాక్షన్ సన్నివేశాలు చేసేటప్పుడు ఎంత వేగంగా ప్రతిస్పందిస్తానో.. నాతో ఎవరైనా మిస్‌బిహేవ్ చేస్తే అంతే వేగంగా స్పందిస్తా. పక్కవాళ్ల అభిప్రాయాలు అస్సలు తీసుకోను. మనం ఏ రంగంలో ఉన్నా సపోర్ట్, నెట్‌వర్క్ అవసరం. నాకైతే నా ఇండస్ట్రీలో మద్దతిచ్చేవాళ్లు చాలామంది ఉన్నారు. అందుకే.. నా గురించి పూర్తిగా తెలిసిన ఎవరూ నా జోలికి రారు.' అంటూ అందంగా నవ్వేసింది ఆదాశర్మ.



# బాలకృష్ణ తనయుడు మోక్షజ్ఞ తెరంగేట్రం

నందమూరి అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న నందమూరి బాలకృష్ణ తనయుడు నందమూరి మోక్షజ్ఞ తొలి సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన వచ్చేసింది. బ్లాక్‌బస్టర్ 'హను-మాన్' ఫేం ప్రశాంత్‌వర్మ దర్శకత్వంలో రూపొందనున్న ఈ చిత్రాన్ని సుధాకర్ చెరుకూరి తన ఎస్వీఎల్ సినిమాస్‌పై లెజెండ్ ప్రొడక్షన్స్‌తో కలిసి నిర్మిస్తున్నారు. బాలకృష్ణ చిన్నకుమార్తె తేజస్విని ఈ సినిమాకి సమర్పకురాలు కావడం విశేషం. శుక్రవారం మోక్షజ్ఞ పుట్టినరోజు సందర్భంగా ఆయన్ని ◌స్టైలిష్ అండ్ మోడరన్ అవతార్‌లో ప్రజెంట్ చేస్తూ ఓ స్టిల్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో ఆకర్షణీయమైన చిరునవ్వుతో, మెస్మరైజింగ్ ప్రజెన్స్‌తో చాలా అందంగా కనిపిస్తున్నారు మోక్షజ్ఞ.

ప్రశాంత్‌వర్మ మాట్లాడుతూ 'మోక్షజ్ఞను హీరోగా పరిచయం చేసే అవకాశం రావడం గొప్ప గౌరవంగా, అంతకంటే పెద్ద బాధ్యతగా భావిస్తున్నా. ఇది ఇతిహాసాల నుంచి స్ఫూర్తి పొందిన స్క్రిప్ట్. ప్రశాంత్ వర్మ సినిమా యూనివర్స్‌లో ఇది ఒక భాగం. నా యూనివర్స్‌ని నెక్ట్స్ లెవల్‌కి తీసుకెళ్లే సినిమా అవుతుంది. ప్రస్తుతం మోక్షూ నటశిక్షణలో ఉన్నారు. డ్యాన్స్, ఫైట్లు.. ఇలా ప్రతి విషయంలో స్పెషల్ ట్రైనింగ్ తీసుకుంటున్నారు. ఈ సినిమాతో ఓ గొప్ప స్టార్‌ని ఇండస్ట్రీకి పరిచయం చేయబోతున్న క్రెడిట్ నాకు దక్కనున్నది' అని ఆనందం వ్యక్తం చేశారు. 'మోక్షజ్ఞని హీరోగా లాంచ్ చేసే సువర్ణావకాశాన్ని మాకిచ్చిన బాలకృష్ణగారికి కృతజ్ఞతలు. ప్రశాంత్‌వర్మ అద్భుతమైన స్క్రిప్ట్‌తో ఈ సినిమాను తెరకెక్కించనున్నారు. మిగతా వివరాలు త్వరలో తెలియజేస్తాం' అని నిర్మాత సుధాకర్ చెరుకూరి తెలిపారు.

ఎన్టీఆర్ విషెస్

ఇదిలావుంటే.. మోక్షజ్ఞ తెరంగేట్రానికి సంబంధించిన అధికారిక ప్రకటన రావడంతో ఎన్టీఆర్, కల్యాణ్‌రామ్ ఇద్దరూ తన ఎక్స్(ట్విటర్) ద్వారా మోక్షజ్ఞకు శుభాకాంక్షలు తెలియజేయడం విశేషం. 'తాతగారి ఆశీస్సులతో నువ్వు పెద్ద హీరోగా ఎదగాలి' అంటూ తారక్, కల్యాణ్‌రామ్ తన ట్విటర్స్‌లో పేర్కొన్నారు.